తల్లిచాటు
మగాడిని
తన భర్తగా
ఆమె
ఎలా మలచుకుంది?

# అమ్మకూచి

గురజాడ
శోభాపేరిందేవి
కథ

వెల్లకిలా పడుకుని ఒళ్ళంతా కళ్ళు చేసుకుని ఓ ఫోటోవైపు చూస్తోంది అలంకృత.

అసలు చేతితో పుస్తకం పట్టుకుని, పుస్తకం మధ్యలో ఫోటో పెట్టుకుని చూసుకుంటోంది దీప్తి వచ్చేసరికి.

అలంకృతని గమనించిన దీప్తి నెమ్మదిగా ఆమె చేతిలోంచి పుస్తకాన్ని జార్చేసింది.

అయినా అలంకృతని డిస్టర్బ్ చెయ్యలేక పోయింది.

అయిదు నిమిషాలు ఆగింది దీప్తి.

ఇంక విసుగేసి అలంకృత చేతిలోని ఫోటోని లాగేసుకుంది.

అప్పుడు ఈ లోకానికి వచ్చింది అలంకృత.

"కుర్రాడు బాగున్నాడే కళ్ళు కొంటెగా చూస్తూ ఒళ్ళంతా తడిమేసేలాగకాక, తన కాంతని కళ్ళల్లో పెట్టుకుని కాపాడుకునేలాగ ఉన్నాయి.

ముక్కుసూటిగా ఉంది. అంటే దొడ్డి దార్లల్లో తిరగనమ్మాయ్! నేరుగా వచ్చి నీ ఒళ్ళోనే వాల్తాను అంటోంది.

మీసాలు 'మాస్టైగా' ఉన్నాయి కానీ విలనీగా లేవు.

పెదవులు కూడా కొరికేలాగ లేవు. తన పెళ్ళాన్ని ప్రేమతో పట్టేసేలా ఉన్నాయి.

ఆ షర్టు దాని స్టయిలు, ఒక్క గుండీ కూడా వదలకుండా పెట్టేసుకున్న తీరు చూస్తే భార్యని గుండెల్లో దాచేసుకుని పర్మనెంటుగా బోర్డ్ పెట్టేసుకునేట్టు ఉంది.

కా.......ని.........?"

"కానీ ఏమిటే త్వరగా చెప్పవా?"

"ఇతను ఏ అమ్మాయికీ భర్తగా సరిపోడు



‘‘మగతనం లేనివాడే పుట్టుకతోనే?’’

‘‘కాదు’’.

‘‘పోనీ ఏ · యాక్సిడెంట్లోనో అది పోయిందా?’’

‘‘ఛ కానేకాదు’’

‘‘మరి’’?

‘‘ఈ అబ్బాయి అదే అప్రమేయ్ ఓ పే....ద్ద అమ్మకూచి!’’

"వా......ట్?"

"అవునే! అమ్మే అన్నం పెట్టాలి. అమ్మే ఆడించాలి. అమ్మే లాలి పొయ్యాలి. అమ్మే లాలి, పాడాలి అనే మూడేళ్ళ పిల్లాడి బాపతు తెల్సా— ఈ ముప్పయ్ ఏళ్ళ ముద్దపప్పు."

"! ! ! ! !"

"ఢిల్లీ ఐ.ఐ.టి.లో ఎమ్.టెక్‌లో సీటు వచ్చినా చేరక ఉస్మానియాలో చేరాడు ఈ మహానుభావుడు అమ్మని వదిలి ఉండలేక".

"రియల్లీ?!"

"పెళ్ళంతా మా వాళ్ళకి బీరకాయపీచు చుట్టాలు. ఈ ప్రబుద్ధుడు నాకు వరసకి అన్న."

"ఊఁ ఇంకా?"

"ఇవన్నీ చేసుకుంటే రాత్రి నీ పక్కలోంచి పారిపోయి అమ్మ ఒళ్ళో బజ్జోగలడు."

"ఏమిటి"?!

"అంతే కాదమ్మాయ్! అమ్మ వంట తప్ప ఎవ్వరి వంటా ఇతనికి పడదు. అందుకే హోటల్ మొహాన్ని ఎరగడి ఈ అమ్మకూచి."

"అయినా నాకితనే కావాలే?"

"అలంకృతా?!!"

"ఎస్! నేనూ అమ్మకూచినే కదామరి అందుకోసమన్నమాట" అంది అందంగా కాక గర్వంగా నవ్వుత అలంకృత.

. . . .

"చూడండి బాబూ షోకేస్‌లో ఉన్న బొమ్మలన్నీ మా అమ్మాయే చేసింది" అలంకృత తల్లి చెప్పింది.

"బాగున్నాయండి" అప్రమేయ్ వాళ్ళమ్మ మెచ్చుకుంది.

"ఆ వాల్ డెకరేషన్లూ, ఈ సోఫాదిళ్ళ మీద ఎంబ్రాయిడరీ దాని చేత్తో తయారు చేసినవే".

అదిగో అమ్మాయి! చూడండి అది తెస్తున్న టిఫిన్లూ దాని చేత్తో చేసినవే!"

"గుడ్" అప్రమేయ్ తండ్రి అన్నాడు.

"మా అమ్మాయి ఎమ్మెస్సీ పాసైంది. సంగీతం వచ్చు. ఇంకో ముఖ్యమైన అంశం ఏమిటంటే మా వంశంలో అసలు నలుపు అనేదే ఉండదండీ!"

ఇటు తరాల్లోనూ అటు తరాల్లోనూ మేమంతా తెల్లటివాళ్ళం! అసలు వాళ్ళమంది మమ్మల్ని ఆంగ్లోఇండియన్స్ అనుకుంటారు కూడా!" అన్నాడాయన కొంచెం గర్వంగా.

"మా అబ్బాయిని చూసారుగా వీడు కూడా మీ తెల్లోవాడే! అసలు మా కుటుంబంలోనూ అంతా మంచిఛాయ. వొట్టి తెలుపే కాదండోయ్ మేమంతా పొడగరులం కూడా!"

అలంకృత తన తల్లినీ, అప్రమేయ్ తల్లినీ కుతూహలంగా కొంటెగా చూస్తూ చూస్తూ అప్రమేయ్ వైపుకు తిరిగింది.

అతనసలు ఆ అమ్మాయి వైపే చూడడం లేదు.

పెళ్ళి చూపుల పేరిట తనకి చేసిన అలంకారమంతా యూజ్‌లెస్‌గా తోచింది అలంకృతకి.

ఆ విషయం అప్పుడే కాదు పెళ్ళయ్యే దాకా ఆలోచిస్తూనే ఉంది అలంకృత..

—మొదటిరాత్రి వచ్చింది—

అలంకృత రతీదేవిలాగ గదిలోకి అడుగు పెట్టింది. అప్రమేయ్ ఆమెని ఆప్యాయంగా దగ్గరికి తీసుకోవడం కానీ, అల్లరిగా మాట్లాడడం కానీ చెయ్యలేదు.

"కూర్చోండి" అన్నాడు అపరిచితురాల్ని గౌరవించినట్టుగా!

"నాకు 30 ఏళ్ళు వచ్చేదాకా నేనెందుకు పెళ్ళి చేసుకోలేదో తెలుసా?"

"........!"

"నా భార్య మా అమ్మని సరిగ్గా చూసుకోదని! నవమాసాలు మోసి కన్నది అమ్మ నన్ను! నాన్న తాగుబోతుగా మారి ఆవిడనీ, నన్నూ పట్టించుకోకపోయినా ఆవిడ నాకోసమే బ్రతకడం మొదలుపెట్టింది. నిదపట్టున హాయిగా బ్రతికేన అమ్మ నన్ను గొప్పవాడ్ని చెయ్యడం కోసం ఉద్యోగిని అయింది.

అలాంటి అమ్మని నేను ప్రపంచంలో అందరికంటే ముందుగా ప్రేమిస్తాను. నేను చేసుకోబోయే అమ్మాయినీ ఆవిడనే సెలెక్ట్ చెయ్యమన్నాను. అలాగే చీరలూ, నగలూ కూడా!

అంతే కాదు. మీరు అమ్మని ప్రేమించి గౌరవిస్తేనే నా భార్యగా ఉండగలుగుతారు. పైగా నాకు పెళ్ళామేలోకం, కొత్తమోజు ఇలాంటివన్నీ ట్రాష్‌గా అనిపిస్తాయి.

అందులో మోడర్న్ అమ్మాయిలు అమ్మా కొడుకుల్ని వేరు చేయడంలో దిట్టలు.

"


కలల సామ్రాజ్యాన్ని కాలితో తన్నేసిన భావన.

ఊహలన్నింటినీ ఊడ్చి అవతలపారేసిన ఫీలింగ్.

రెండు క్షణాలు గడిచాయి.

"రండి పడుకోండి! మా అమ్మని నాకంటే జాగ్రత్తగా మీరు చూసుకున్నట్లుగా నాకు తోచిననాడే మనం శారీరకంగా దగ్గరవుదాం!"

# రేటు



"ఏమండీ! ఫ్యాక్టరీ రేటుకన్నా తక్కువ రేటుకు వాచీలను అమ్ముతున్నారు కదా! మీకు లాభం ఎలా వస్తుంది?" అడిగింది అలివేలమ్మ షాపుయజమాని భర్తతో.

"రిపేరులలో" తాపీగా చెప్పాడు భర్త.

—అర్జునా పులిజాల్ (వనస్థలిపురం)

అలంకృత కళ్ళు విప్పార్చి అతన్ని చూడసాగింది.

కైకేయిలాగ అలిగి పడుకోవాలనిపించింది.

కానీ కైకేయి అలకతీర్చేందుకు దశరథుడు ఉన్నాడు.

కానీ తననే పట్టించుకోని తన భర్త తన అలకని మాత్రం ఏం పట్టించుకుంటాడు.

దూకినట్టుగా మంచం దిగింది అలంకృత.

"నేనింక వస్తానండీ నిద్రొస్తోంది."

"ఎటెళ్తున్నారు?" ఆశ్చర్యంగా అడిగాడు. "నాకు అమ్మ ఒళ్ళో పడుకుంటేనే కాని నిద్రరాదండీ! వెరీసారీ!"

"ఏం ఫర్వాలేదు వెళ్ళిరండి" ఆశ్చర్యంగా తోచినా టక్కున అనేసాడు అప్రమేయ్!

"గుడ్‌నైట్ అండ్ స్వీడ్‌డ్రీమ్స్" కసిగా అనేసి బయటకొచ్చేసింది అలంకృత.

. . . .

"రా!రా! అలంకృతా! అమ్మ అన్నీ రెడీగా పెట్టేసింది. అమ్మ చేతివంట తింటే వదిలి పెట్టవు. అందుకే నేను ఎవరింట్లోనూ కాఫీ కూడా తాగను. ఆ రోజు పెళ్ళిచూపులనాడు నువ్వన్నీ చేసావని మీ వాళ్ళన్నా అందుకే తిన్లేదు. ఏమీ అనుకోకు."

"నేనేమీ అనుకోలేదండీ పైపెచ్చు అన్నీ నేనే సంతోషంగా లాగించేసాను. ఎందుకంటే అమ్మఅంతరుచిగా చేసిందిగా!"

"అంటే నువ్వవి చెయ్యలేదా?"

"అదే అవి ఏమిటి? ఆ కుట్లూ, అల్లికలూ, బొమ్మలు, ముగ్గులూ అన్నీ అమ్మ చేసినవే. మా అమ్మ చాలా టాలెంటెడ్. చిన్నప్పట్నుండీ అమ్మ చేతే అన్నీ చేయించుకుని నేనే చేసానని అందరికీ చెప్పేదాన్ని."

అప్రమేయ్ ముఖంలో చిరుకోపం!

అలంకృత కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"ఏమైంది"?

"అమ్మ గుర్తొచ్చింది. అమ్మ పెడ్తేనే కానీ ఎప్పుడూ అన్నం తిని ఎరుగను."

"ఇంక తప్పదు అలంకృతా! ఇక్కడే అలవాటు చేసుకోవాలి."

కళ్ళు తుడుచుకుంటూ గబగబా మజ్జిగన్నం ఒక్కటే తింది అలంకృత.

"అమ్మ వంట బ్రహ్మాండంగా చేస్తుంది. నువ్వేం తిన్లేదు కాని!"

"నేనూ నేర్చుకోనా అత్తగారి దగ్గర!"

"నేర్చుకుంటే నేర్చుకో కాని నాకు చేసి పెట్టకు. అమ్మ చేతివంట తిన్నాక నీ చేతి వంట తిన్లేను."

అలంకృతకి ఏడుపు రాలేదంతే.

ప్రతీకార జ్వాల రగిలిందంతే!

. . . .

ఆ రోజు అప్రమేయ్ స్నేహితులు ఇంటికొచ్చారు.

వాళ్ళంతా అతన్ని అభినందించారు. అంత చక్కటి భార్యని పొందినందుకు!

ఫస్ట్‌నైట్ గురించి అడిగారు.

తమ తమ అనుభవాలను గురించీ సినిమాల్లో ఫస్ట్‌నైట్స్ గురించీ మాట్లాడారు. అంతా వెళ్ళిపోయారు.

ఆ తర్వాత అలంకృతని చూడగానే

"మీ అమ్మాయికి పెళ్ళీ పెటాకులు మానేసి హాయిగా మీ దగ్గరే ఉంచేసుకోవాల్సింది."

"అదేంటి బాబూ?"

"అదంతేనండీ! నేను పెళ్ళాంతో కాపురం చెయ్యాలనుకున్నాను కానీ పాపాయితో కాదండీ!"

"కరెక్ట్‌గా చెప్పావు అప్రమేయ్! అలంకృత కూడా మంచి మొగుడితో కాపురం చెయ్యాలని అనుకుంది కానీ అమ్మకొంగుకి వేళ్ళాడే బుజ్జిబాబుతో కాదు" అంది పక్క గదిలోంచి అన్నీ వింటున్న దీప్తి అటు వచ్చి.

అలంకృత వస్తుందని తెలిసి గంట క్రితమే వచ్చింది దీప్తి.

ఆశ్చర్యంగా చూసాడు అప్రమేయ్.

"కోపం తెచ్చుకోకు అప్రమేయ్! నువ్వు అలంకృతతో అనలేదా అమ్మే నీ ప్రాణమని! అమ్మ వంటే వింటానని! అందుకే అమ్మలో సవ్యంగా ఉందని తెలిస్తేనే సంసారం చేస్తానని !"

"దీప్తి ప్లీజ్ ఇంక ఆపు!"

"నేను ఆపను అన్నయ్యా! అమ్మని ప్రేమించవద్దని అనడంలేదు కూడా! కానీ ఆలిని కూడా ప్రేమించమంటున్నాను. అమ్మ అమ్మే! ఆలి ఆలే! పెళ్ళాం కొంగుపట్టుకు తిరగడం ఎంత తప్పో అమ్మకూచి అన్నట్టు ప్రవర్తించడమూ అంతే తప్పు."

అప్రమేయ్ ఇంక మాట్లాడలేదు.

"ఏయ్ ఎందుకు నవ్వుతున్నావ్?" అలంకృతని పెనవేసుకుంటూ అప్రమేయ్ అడిగాడు.

"అమ్మ గుర్తొచ్చింది!" అంటే అదిగో అదే పొద్దు ...ఆమెని మాట్లాడనీయకుండా ఆతను పూర్తిగా ఆమె మీద వాలిపోయాడు.

## విష కీటకం



"ఆఫ్రికా దేశ ఉష్ణమండల ప్రదేశాలలో నాలుగు మిలియను చదరపు మైళ్ల వైశాల్యం నుమిగూడే ట్సెట్సె ఈగలు ప్రపంచంలో మిక్కిలి విషకరమైనవి. ఇవి కుట్టినప్పుడు వచ్చే విషబిందువు శరీరంలో వేరి ప్రమాదం కలుగచేస్తాయి. వెర్రి నిద్ర పట్టుకుంటుంది.

—టి.సత్యమూర్తి